క్లుప్తంగా

గిరిజనులకు నివేశన స్థలాలు పంపిణీ చేసిన మంత్రి



గిరిజనులకు నివేశన స్థలాలు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

పుల్లలచెరువు: మండలంలోని కొమరోలు గ్రామ గిరిజనులకు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం తన కార్యాలయంలో నివేశన స్థలాలు పంపిణీ చేశారు. ఆర్డీటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కోమరోలు గ్రామంలో 36 మంది గిరిజనులకు నివేశన స్థలాలు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పుల్లలచెరువు, వై.పాలెం వైఎస్సార్ సీపీ కన్వీనర్లు రెంటపల్లి సుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియకు సహకరించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం: ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో కొనకనిమెట్ల, పొదిలి మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్‌బూత్‌ల వారీగా ఏజెంట్లను నియమించుకుని బూత్‌లెవెల్ అధికారులకు సహకరించాలన్నారు. ఓటర్ల మార్పులు చేర్పులు, తొలగింపు తదితర అంశాలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే చెప్పారు. కొనకనమిట్ల ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్, మండల కన్వీనర్ వెంకటరెడ్డి, పొదిలి నాయకులు చెన్నారెడ్డి పాల్గొన్నారు.

సర్వేయర్ కార్యాలయం వద్ద నిరసన

దర్శి: తన తండ్రి పేరుతో ఉన్న ఎకరా 90 సెంట్ల భూమిని ఎకరా 60 సెంట్లకు తగ్గించారని దర్శి సర్వేయర్ కార్యాలయం ముందు పోతవరం గ్రామానికి చెందిన చిన్నపురెడ్డి తిరుమల నారాయణ శనివారం నిరసన తెలిపారు. పది మంది ఆక్రమణ దారులు తనను కొట్టి ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్‌స్టేషన్‌కి వెళితే సాక్ష్యం తెచ్చుకోమంటున్నారని వాపోయాడు. కలెక్టర్‌కు , ఇక్కడ అధికారులకు ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా అధికారులు స్పందించడం లేదంటూ వాపోయారు. సర్వేల్లో అధికారులకు డబ్బులు ఇస్తే ఒకరి భూమి మరొకరికి ఇస్తున్నారని మండి పడ్డారు. కాగా చిన్నపు రెడ్డి నారాయణ పొదిలి మండలం కుంచేపల్లి గ్రామ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నాడు.

మిషన్ ఇంద్ర ధనస్సు సర్వే పరిశీలన

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలో జరుగుతున్న మిషన్ ఇంద్ర ధనస్సు సర్వే కార్యక్రమాన్ని స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ అంజన్‌సత్తారాజ్ శనివారం పరిశీలించారు. తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొర్రపాటివారిపాలెం , తాళ్లూరు- 2 సచివాలయాల పరిధిలో సర్వే పరిశీలించి వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. డీఐఓ పద్మజ, హెల్త్ సూపర్‌వైజర్ జవహర్ అలీ, డాక్టర్ ఖాదర్‌మస్తాన్, సూపర్‌వైజర్ పీవీ రవి, సిబ్బంది పద్మ, ఫాతిమ పాల్గొన్నారు.

478 మందికి వైద్య పరీక్షలు

బేస్తవారిపేట: మండలంలోని పూసలపాడులో గిద్దలూరు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. 478 మందికి పరీక్షలు చేశారు. డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీలు సాధారణం

దర్శి: బదిలీలు సాధారణమని వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఎస్ఎస్‌సీ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మిని విద్యాకమిటీ చైర్మన్ విష్ణుప్రియ, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ బసవయ్య, ఉపాధ్యాయులు వరలక్ష్మి, లావణ్య, జయమ్మ, రూపస్‌బాబు, జరీనా, సరోజని సత్కరించారు. విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు.

విద్యారంగానికి
ప్రభుత్వం పెద్దపీట



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా

బేస్తవారిపేట: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేసిందని జెడ్పీటీసీ బీవీ రాజయ్య అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్లో విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ బడుల్లో వసతుల కల్పన, డిజిటల్ తరగతులు, ట్యాబ్‌లు, యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తోందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ బడుల్లో అనేక సంస్కరణలు తీసుకురావడంతో పేద పిల్లల బంగారు భవిష్యత్ బాటలు పడ్డాయన్నారు. మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, ఎంఈఓ చేగిరెడ్డి రమణారెడ్డి, హెచ్‌ఎం కర్నాటి తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

కురిచేడు: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసిందని జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ బుల్లం వెంకటనర్సయ్య ,ప్రధానోపాధ్యాయుడు రంగసాయితో కలిసి పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. దేకనకొండలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అందించారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ వడ్డె సుభాషిణి, ఉపాధ్యాయులు ప్రసాదాచార్యులు, ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని తంగిరాలపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలు ఎంఈఓ-2 సుబ్రహ్మణ్యం శనివారం పంపిణీ చేశారు. పాఠశాలలో రికార్డులు, మధ్యాహ్నం పథకం ఆహార పదార్థాలు పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోకల ఆవులయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించనున్నట్లు ఎంపీపీ లాజర్, జెడ్పీటీసీ వాగ్యానాయక్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాలపై పాఠశాలల్లో సెమిస్టర్-2కు సంబంధించిన పుస్తకాల పంపిణీ కార్యక్రమం మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం నిర్వహించారు. పుల్లలచెరువు కేజీబీవీ పాఠశాలలో పుస్తకాల పంపిణీ ఎంఈవో శామ్యూల్ జాన్ అధ్యక్షతన జరిగింది.

దర్శి: జగనన్న విద్యాకానుకలో భాగంగా సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను ఈ విద్యాసంవత్సరం ప్రారంభ దశలోనే అందిస్తున్నట్లు బండివెలిగండ్ల పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కుమ్మిత గోపాల్‌రెడ్డి తెలిపారు. పాఠ్యపుస్తకాలు శనివారం అందించారు. వార్డు మెంబర్లు ఆదిలక్ష్మి, బాలవెంకేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పి. గోవిందయ్య, బి. శ్రీనివాసరెడ్డి, వై. రవికుమార్, కె. చిన్న, ఖాశీం పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాల తనిఖీ

దొనకొండ: స్థానిక ఉర్దూ పాఠశాలను మండల విద్యాధికారి- 2 షేక్ అమీర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పరిశీలించారు. సెమిస్టర్- 2 పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్‌ఎం ఆదిమూలపు ప్రభుదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెల్లబాడులో..

మండలంలోని తెల్లబాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ యామిని బాలిరెడ్డి విద్యార్థులకు సెమిస్టర్ 2 పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సీతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా కిట్లతో పేద విద్యార్థులు ఆనందం చెందుతున్నారని సర్పంచ్ జనమాల నాగేంద్రం పిచ్చయ్య అన్నారు. పెద ఉల్లగల్లు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం సెకండ్ సెమ్ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం సురభి ఆదాం, ఉపాధ్యాయులు నిరంజన్ బాబు, రోహిణి, రుద్రయ్య, మనోహర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కాపురం: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని బోడపాడు సర్పంచ్ రమణారెడ్డి అన్నారు. శనివారం బోడపాడులో పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం సురేఖ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పూర్ణ, సభ్యులు సుబ్బులక్ష్మి, మల్లిఖార్జునరెడ్డి, ప్రమీల, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యంతో ముందుకు సాగాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పలు పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ఎంఈఓలు తులసిమల్లికార్జున నాయక్, రాజశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండల పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలు శనివారం అందజేశారు. మండల పరిధిలోని బోడేనాయక్ తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు డుమావత్ లతా బాయి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మస్తాన్ నాయక్, ప్రధానోప్యాధ్యాయులు నారాయణరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, నాయకులు గుమ్మా యల్లేష్, చంద్రకాంత్ నాయక్ పాల్గొన్నారు.

కొమరోలు: ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని విద్యను అభ్యసించాలని జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు తెలిపారు. కొమరోలు, నాగిరెడ్డిపల్లె, అల్లినగరం ఎంపీపీ పాఠశాలల్లో జగనన్న విద్యాకానుకలో భాగంగా సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను శనివారం ఆయన విద్యార్థులకు అందజేశారు. వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, ఎంపీటీసీ సుభానీ, ఎంఈవో వెంకటరత్నం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం పుస్తకాలను వైస్ సర్పంచ్ దేవదాస్ పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం మౌలాలి, ఉపాధ్యాయులు షెక్షావలి, స్థానిక చర్చిపాస్టర్ ఇసాకు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న విద్యాకానుకలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు శనివారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో విద్యను అభ్యసించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జెడ్పీటీసీ బుడత మధుసూదనరావు, వైస్ చైర్మన్లు ఆర్డీ రామకృష్ణ, కాతా దీపికా, ఎంఈఓలు కె.వెంకటేశ్వరరావు, జింకా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దర్శి: పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



దేకనకొండలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ



మార్కాపురం: పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు



పుల్లలచెరువులో పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు



ముండ్లమూరు: పుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్, హెచ్‌ఎం



పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ -2 అమీర్

మార్కెట్ యార్డు
అభివృద్ధికి కృషి



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు

గిద్దలూరు రూరల్: మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో రూ.50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డు కార్యాలయ భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జగనన్న ప్రభుత్వం అహర్నిశలూ శ్రమిస్తోందన్నారు. అందుకు అనుగుణంగా రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అందుబాటులోకి తీసుకొస్తూ రైతుల పక్షపాత ప్రభుత్వంగా పేరుగాంచిందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు కలిగే సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని వసతులతో నూతనంగా నిర్మించిన కార్యాలయం భవనాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకుని రైతులకు మరిన్ని సేవలు అందించాలన్నారు. రైతులకు సిబ్బంది దగ్గర ఉండి సేవలు అందించాలని కోరారు. వైస్ ఎంపీపీ నోవెల్, నరవ గ్రామ సర్పంచి బండి శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ మోహన్‌రెడ్డి, భూమా నరసింహారెడ్డి, ఎంపీటీసీలు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధే సీఎం లక్ష్యం



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే



పథకాల గురించి వివరిస్తున్న మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి

కొనకనమిట్ల: పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగుతోందని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పెదారికట్ల ఎస్సీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఏయో పథకాల కింద ఎంత లబ్ధి చేకూరిందో చదివి వినిపించారు. ప్రతి కుటుంబానికీ సుమారు రూ. 2 లక్షల నుంచి రూ. 5లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన సాగాలంటే మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురౌతున్నా నిరాటంకంగా సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తున్నారని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకం కావాలన్నా, నివేశస్థలం పొందాలన్నా నాయకులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. ఆ వినతులు కూడా బుట్టదాఖలయ్యే దారుణాలను మీరంతా చూసిన విషయాన్ని మర్చిపోకూడదని తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. తాను ఇచ్చిన హామీల్లో నూరు శాతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. జగనన్న పాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. ముందుగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి వైఎస్సార్ సీపీ నాయకులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు మహిళలు హారతులు ఇచ్చి పూలమాలలతో సత్కరించారు. అనంతరం గ్రామస్తులు పలు రకాల వినతులను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు ఎన్. బాలచంద్రుడు, సర్పంచ్ బి. చెంచయ్య, ఎంపీటీసీ ఎన్. రసూల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దూరి కొండారెడ్డి, మూల రాంబాబు, జి. ఓబుల్‌రెడ్డి, కొండారెడ్డి, మండల స్థాయి అధికారులు, గృహసారథులు, కన్వీనర్లు, గ్రామ వలంటీర్‌లు పాల్గొన్నారు.

న్యాయాన్ని కాపాడాలి



మామిడి మొక్క నాటుతున్న జిల్లా జడ్జి

దర్శి: న్యాయాన్ని కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా జడ్జి ఏ. భారతి సూచించారు. స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జిల్లా జడ్జి భారతి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు తనిఖీ సందర్భంగా హాజరయ్యారు. దర్శి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మామిడి మొక్క నాటారు. ఆమె మాట్లాడుతూ మహిళా న్యాయవాదులకు ప్రత్యేక బార్, బాత్‌రూమ్‌లు వంటి సౌకర్యాలు అందించేందుకు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సహకరిస్తామని చెప్పారు. సీనియర్ సివిల్ జడ్జి జీఎల్‌వీ ప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి, బొటుకు గంగాధర్, న్యావాదులు చెన్నకేశవులు, సురేష్, మనోహరమ్మ పాల్గొన్నారు.

ఆవేశంలో చేసిన తప్పలతో జైలు

గిద్దలూరు రూరల్: ఆవేశంలో చేసిన తప్పులతో శిక్ష అనుభవిస్తారని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవేందర్‌రెడ్డి అన్నారు. న్యాయ విజ్ఞన సదస్సులో భాగంగా పట్టణంలోని సబ్‌జైలు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలు తెలుసుకోవాలన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పుల కారణంగా శిక్షలు పడి జైలులో జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జైలులో శిక్ష అనుభవిస్తున్న వారికి వసతులు ఏవైన లోపం ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు నిబంధనల ప్రకారం వసతులు ఏర్పాటు చేయాలని జైలు సిబ్బందిని కోరారు. జైలు ఇన్‌చార్జి ధర్మరాజు, న్యాయవాది పిచ్చయ్య యాదవ్, లీగల్ వలంటీర్ మధు పాల్గొన్నారు.

ఇ-పంట నమోదు తప్పనిసరి

మార్కాపురం టౌన్: ప్రతి పంటనూ ఇ-పంటలో నమోదు చేయాలని వ్యవసాయశాఖ ఇన్‌చార్జి ఏడీఏ బాలాజీ నాయక్ అన్నారు. శనివారం ఇ-పంట నమోదుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం సబ్‌డివిజన్ పరిధిలోని వ్యవసాయశాఖాధికారులు బి. శ్రీనివాసులు, టి. వెంకటేశ్వర్లు, బుజ్జిబాయి, స్వరూప, మహమ్మద్, హెచ్‌ఓ రమేష్‌బాబు పాల్గొన్నారు.